# భూమిని ఆరోగ్యంగా ఉంచుకోవాలి

- సంగం డైరీ సీడ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ
- విజ్ఞాన్స్‌లో రైతులకు ఘనంగా ప్రారంభమైన ట్రైనింగ్ ప్రోగ్రామ్

రైతులందరూ పంటలు పండే భూములను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సంగం డైరీ సీడ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, నాబార్డ్ ( నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్)ల సంయుక్త ఆధ్వర్యంలో ''పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ వాల్యూ అడిషన్ ఆఫ్ ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్₹ అనే అంశంపై ఐదు రోజుల పాటు రైతులకు నిర్వహించనున్న ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగం డైరీ సీడ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడిని సాధించాలంటే నేలలో సేంద్రీయ కర్బన పదార్థం ఎక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే పండిన పంటలు రుచికరంగా ఉండటంతో పాటు వాటిని ఎక్కువ రోజులు నిలువ చేయవచ్చన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన నాబార్డ్ డెప్యూటీ జనరల్ మేనేజర్ ఎం,ఎస్,ఆర్ మూర్తి మాట్లాడుతూ రైతులకోసం ఇక్కడ నిర్వహిస్తున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతమైతే '' నాబ్ విజ్ఞాన్ ₹ పేరుతో ఇక్కడే ఒక ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు ఎవరైతే కొత్త విషయాలను కనుగొనడానికి వెతుకుతారో..... వారే సరికొత్త ఆవిష్కరణలను కనుగొంటారని పేర్కొన్నారు. అవకాశాలనేవి మన వద్దకు రావని, మనమే వాటిని వెతుక్కుంటూ వెళ్లాలని తెలియజేసారు. ఆహార వనరులు ఎక్కువగా దుర్వినియోగం అవుతున్నాయని, ఇలాగే కొనసాగితే దేశంలో 2050 నాటికి ఆహార కొరత ఏర్పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ శరత్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు

పాల్గొన్నారు.